# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 101 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 01 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 101 01-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ప్రపంచ సుందరి పోటీల నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్


**టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా అవుట్**

**ఖండాల వారీగా ఒక్కొక్కరిని ఎంపిక చేసిన నిర్వాహకులు**




ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీలు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. పలు దేశాల అందగత్తెలు కిరీటం కోసం పోటీ పడుతున్న ఈ వేదికపై, భారత ప్రతినిధి నందిని గుప్తా ప్రస్థానం టాప్-8 దశలోనే ముగిసింది. ఈ పోటీల్లో భాగంగా ప్రకటించిన టాప్-8 జాబితాలో నందిని గుప్తా స్థానం దక్కించుకోలేకపోయారు. టాప్-8లో నిలిచిన సుందరీమణులలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన వారు ఉన్నారు. ఆ తర్వాత ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. అమెరికా అండ్ కరీబియన్: మార్టినిక్, ఆఫ్రికా: ఇథియోపియా, యూరప్: పోలెండ్, ఆసియా: థాయ్‌లాండ్ సుందరీమణులు ఉన్నారు. ఖండాల వారీగా ఎంపికైన టాప్ నలుగురు కంటెస్టెంట్లను న్యాయనిర్ణేతలు ప్రశ్నలు అడుగుతున్నారు.

# మాది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం..



- ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తాం
- జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
- ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
- ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
- రేషన్ వద్దనుకున్న వారికి డీబీటీ పద్ధతిలో నగదు చెల్లింపు
- గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ముమ్మిడివరం నియోజకవర్గం, చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- ఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి

ముమ్మిడివరం, కాట్రేనికోన మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో

- తరువాయి 3లో..







## జూన్ 4న నిరసన

### ఎమ్మెల్సీ కవిత పిలుపు



హైదరాబాద్ మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ %ా%. ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత నిరసనకు పిలుపునిచ్చారు. నగరంలోని ఇందిరా పార్క్ వద్ద జూన్ 4వ తేదీన తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించారు. మరోవైపు శనివారం సాయంత్రం బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించనున్నారు.

## సిందూరం నారీశక్తి జాతీయ వీరత్వానికి చిహ్నం

**మధ్యప్రదేశ్‌లో పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ**



భోపాల్ - సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన చెప్పారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశమని అంటూ మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నమన్నారు. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో పాల్గొన్న ప్రధాని ముందుగా దేవి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలను ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు. భోపాల్‌లో లోకమాతా దేవి అహల్యాబాయి మహిళా సశక్తికరణ్ మహాసమ్మేళన్'లో లోకమాత అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా దతియా, సత్నా విమానాశ్రయాలను మోడీ ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి.

- తరువాయి 2లో..



## జూన్ 1 నుండి పేదలకు రేషన్ సరుకులందించడమే ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ సిఎం పవన్

అమరావతి మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



అమరావతి : జూన్ 1 వ తేదీ నుంచి ప్రతీ పేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉంటాయన్నారు. "పేదలకు రేషన్ సరకులు అందించే చౌకధరల దుకాణాలను గత ప్రభుత్వం మూసివేసింది. ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. ఇంటింటికీ

- తరువాయి 2లో..

## జూన్ 10న భారత్ బంద్

### పిలుపునిచ్చిన మావోయిస్టులు



హైదరాబాద్ మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్ - మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్ట్ లు భారత్ బంద్ కు పిలుపు ఇచ్చారు.. జూన్ 10 వ తేదిన దేశవ్యాప్తంగా బంద్ పాటించాలని కోరుతూ మావోయిస్టు కేంద్రకమిటీ అధికార

- తరువాయి 2లో..

## అల్లూరి పేరు చెబితే.. కృష్ణాగారే మదిలో మెదులుతారు

### : వైఎస్.జగన్

గుంటూరు మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గుంటూరు : " అల్లూరి సీతారామరాజు పేరు చెబితే జనాలకు మదిలో మెదిలే రూపం సూపర్ స్టార్ కృష్ణగారిదే " అని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు. శనివారం సూపర్ స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకొని %ా% ఆయన నివాళులర్పిస్తూ వైఎస్.జగన్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. " సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ కృష్ణ గారు హీరోగా నిలిచారు. సినిమా రంగంలో అజాత శత్రువుగా పేరు పొందిన ఆయన టాలీవుడ్‌లో ఎన్నో ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యారు. నిర్మాతగా, దర్శకుడిగా, ఎడిటర్‌గా, స్టూడియో అధినేతగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించి, తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అల్లూరి పేరు చెబితే.. మనకు కృష్ణాగారే మదిలో మెదులుతారు. రాజకీయాల్లోనూ రాణించారు. నిర్మాతలు, కార్మికుల కష్టాల్లో అండగా నిలిచి పెద్ద మనసును చాటుకున్నారు. నాన్నగారికి (వైఎస్సార్) అత్యంత ఆప్తులు అయిన కృష్ణ గారి జయంతి సందర్భంగా నివాళులు " అంటూ జగన్ పోస్ట్‌లో పేర్కొన్నారు.



## వాట్సాప్ ద్వారా ఏపీ డీఎస్సీ హాల్ టికెట్లు..

**అభ్యర్థులకు మంత్రి లోకేశ్ కీలక సందేశం**


**ఏపీలో 16,347 టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ**

**జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు**

**అధికారిక వెబ్‌సైట్ cse.ap.gov.inలో హాల్ టికెట్లు**

**95523 00009 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా హాల్ టికెట్లు పొందే అవకాశం**

**అభ్యర్థులకు శుభాకాంక్షలు చెప్పిన మంత్రి లోకేశ్**



ఏపీ మెగా డీఎస్సీకి సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైన విషయం తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏపీ డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ http:// cse.ap.gov.in ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే, అభ్యర్థులకు వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించారు. దీనికోసం అభ్యర్థులు 95523 00009కు మెసేజ్ చేస్తే సరిపోతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అభ్యర్థులకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల తమ నియబద్ధత నెరవేరిందని, డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మంత్రి కోరారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. "ప్రియమైన అభ్యర్థులారా! మెగా డీఎస్సీ-2025 హాల్ టికెట్లను http:// cse.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే 95523 00009 నంబర్‌లో మా

- తరువాయి 2లో..

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# విద్యార్థుల వీసాల విలాపం

అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు.

అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు (%ఎఱఖిం ర్‌బ-ˆవత్ం%) అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి.

ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. భారత్ నుంచి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళ్తున్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికాకే వెళ్తున్నారు. మన విద్యార్థులు చదువుకోసం ప్రతి ఏటా రూ. లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఏటా భారత్ నుంచి వెళ్లే విద్యార్థుల్లో 40 వేల నుంచి 50 వేల మంది తెలుగువారే ఉండేవారు. అయితే అక్రమ వలసదారులను పట్టుకుని తిరిగి పంపించడం ప్రారంభించాక పార్ట్‌టైమ్ చేస్తున్న భారత విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. ఏటా వెళ్లే వారిలో 50% అమెరికా చదువులను వాయిదా వేసుకోవలసి వచ్చింది. గత ఏడాది 2.7 లక్షలకు పైగా భారత విద్యార్థులు అమెరికాలో నమోదయ్యారు.



దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల (రూ. 3,73,982 కోట్లు) ఆదాయం సమకూరింది. 202324లో 10 లక్షలకు పైబడిన విదేశీ విద్యార్థుల వల్ల అమెరికాకు దాదాపు 4400 కోట్ల డాలర్ల సంపద సొంతమైంది. 3.78 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. అమెరికా వర్శిటీల్లో చదువుకున్న విదేశీయుల్లో చాలా మంది అక్కడే స్టార్టప్‌లు, ఇతర వ్యాపారాలు నెలకొల్పుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అమెరికాలో చదువుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు మొదటి స్థానంలోను, చైనీయులు రెండో స్థానంలోను ఉన్నారు. 2023 24 సంవత్సరంలో చైనా నుంచి 2 లక్షల 70 వేలమంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయడంపై చైనా స్పందించింది. అంతర్జాతీయ విద్యార్థులతో సహా చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరింది.

ఇరుదేశాల మధ్య విద్యాపరమైన విషయాల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూసుకోవాలని సూచించింది. అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పైన, వారి ట్యూషన్ ఫీజుల పైన ఆధారపడిన అమెరికా విశ్వవిద్యాలయాలకు ట్రంప్ సర్కారు విధానాల వల్ల ఆర్థిక కష్టాలు మరింత ఎక్కువ కానున్నాయి. ఇటీవలే హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలపై ట్రంప్ సర్కారు నిషేధం విధించడం లక్షలాది మంది విద్యార్థుల కలలను చెరిపివేస్తోంది. ఇంతేకాకుండా క్లాసులకు గైర్హాజరైతే వీసాలు రద్దంటూ మరో కఠోర నిర్ణయాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో అమెరికాలో సగటు భారతీయ విద్యార్థి పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంలో విద్యార్థులు చదువులకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అమెరికా అధ్యక్షుడి సలహా సంఘం మాజీ సభ్యుడైన అజయ్ భుటోరియా తాజా పరిణామాలపై స్పందిస్తూ కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేయడం ముఖ్యంగా భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఎంతో మంది భారతీయ విద్యార్థుల చదువుల కలలను భగ్నం చేస్తుందన్నారు.







ముమ్మిడివరం నియోజకవర్గం, చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు














## సిందూరం నారీశక్తి జాతీయ వీరత్వానికి చిహ్నం

అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి' అని అన్నారు.

**అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నం..**

అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవి అహల్యాబాయి దేవుని ఆరాధనకు, ప్రజల సేవకు ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా కూడా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు. అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

**మహిళల కోసం సంక్షేమ పథకాలు ꠰ా**

%ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని తాము వాగ్దానం చేశామని, ఆ దిశగా వేగంగా పురోగమిస్తున్నామని తెలిపారు.. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు.

## జూన్ 1 నుండి పేదలకు రేషన్ సరుకులందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండ్రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతో మంది పేదలు సరకులు అందక ఇబ్బందులుపడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకు సెలవులు పెట్టుకోవాల్సి వచ్చేది. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయం సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకులు అందించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## జూన్ 10న భారత్ బంద్ : పిలుపునిచ్చిన మావోయిస్టులు

ప్రతినిధి అభయ్ ఒక లేఖను విడుదల చేశారు. 2024 నుంచి ఇప్పటి వరకు 540 మంది మావోయిస్టులు మృతి చెందారని అ లేఖలో పేర్కొన్నారు.. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా కేంద్రం ఆపరేషన్ కగార్ ఆపడంలేదని వివరించారు.. రెండు నెలలుగా సంయమనం పాటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల స్పందన రాలేదని పేర్కొన్నారు..కేంద్ర, రాష్ట్రాల ఫాసిస్ట్ వైఖరికి నిరసనగా బంద్ కు పిలుపు ఇస్తునట్లు చెప్పారు.. అలాగే జూన్ 11 నుంచి ఆగస్టు 3 వరకు అమరుల స్మారక సభలు నిర్వహిస్తునట్లు తెలిపారు.

## వాట్సాప్ ద్వారా ఏపీ డీఎస్సీ హాల్ టికెట్లు..

WhatsApp సర్వీస్ ద్వారా కూడా వాటిని పొందవచ్చు. నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. ఇప్పుడు మీ వంతు వచ్చింది! మీరు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి. అందుకు మీకు శుభాకాంక్షలు. మీరు మీ వంతు కృషి చేసి అద్భుతమైన ఫలితాలతో బయటకు రావాలని కోరుకుంటున్నాను!" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇక, ఈ డీఎస్సీ పరీక్షలు జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. అందుకు తగట్లుగా పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కాగా, ఈ మెగా డీఎస్సీ ద్వారా 16, 347 టీచర్ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనున్న విషయం తెలిసిందే.

# మాది పేదల కోసం.. పనిచేసే ప్రభుత్వం



(మొదటి పేజీ నుంచి తరువాయి)

సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

### పింఛన్లతో పేదల కళ్లలో ఆనందం

మనది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛన్ని రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్య కు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలాగే ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి రూ.111.41 కోట్లను విడుదల చేశాము. మనకంటే ధనిక రాష్ట్రాలున్నాయి. వారికి ఆదాయమూ ఎక్కువ వస్తోంది. కానీ వారికంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. మహారాష్ట్రకు దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ఆదాయం వస్తున్నప్పటికీ వారు పింఛను కింద ఇచ్చేది రూ. 1000 మాత్రమే. తెలంగాణలో రూ. 2,500 ఇస్తున్నారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా ఉంటానని నేను చెప్పిన మాట నిలబెట్టుకున్నాను. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ. 30 వేలు వస్తాయి. నేను నెలకు రూ. 4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువ.

### దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారు.

### అండగా ఉండి ఆదుకుంటాం

కోనసీమలో వరి ఎక్కువ పండటంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా రైస్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడు. అతనికి పింఛను మంజూరు చేస్తున్నాను. బీటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరపున రూ. లక్షా 50 వేలు , ఉద్యోగం ఇస్తాము. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన సాయి లక్ష్మీ చంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో 5 లక్షలమంది వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నారు. దీనిపై మరింత శ్రద్ధ పెడతాము.

### నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులు

ఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం.

### వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూత

వెనకబడిన వర్గాల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం. మొన్నటి బడ్జెట్ లో బీసీలకు రూ.47,456 వేల కోట్లు వీరి అభివృద్ధికి కేటాయించాము. అధికారంలోకి రాగానే ధాన్యం రైతులకు రూ.1,670 కోట్లు విడుదల చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలు పెట్టి పోయారు. ఆ డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ కమిషన్ డబ్బులు తెచ్చాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ రూఫ్ టాప్ పథకం కింద 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నాం. అనుమతులు రాగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ యూనిట్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం. బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు సమకూరుస్తాం. కరెంటు ఉత్పత్తి చేసుకుని ఎలక్ట్రికల్ వాహనాలు కూడా ఉపయోగించుకోవచ్చు.

### మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు

మహిళల భద్రతకు శక్తి టీం లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికింది. డగ్స్ అమ్మినా, తీసుకున్నా తాటతీస్తాను. ఈగల్ వ్యవస్థ తెచ్చి కట్టడి చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదు. రాష్ట్రమంతటా రోడ్లపై గోతులు పెట్టి పోయారు. ఆ గోతులు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయింది. 20 వేల కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులు చేశాం. గత ప్రభుత్వంలో చెత్త పైనా పన్ను వేశారుకానీ చెత్త మాత్రం తీయలేదు. మేం రాగానే చెత్త పన్ను రద్దు చేశాము. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ నాటికి తీసేస్తాం. ఆర్య వైశ్యుల ఇలవేల్పు కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో ఐదు ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతాం. టీచర్ల కు మేలు జరిగేందుకు 177 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ. 213 కోట్ల సరండర్ లీవ్ లకు డబ్బులు ఇచ్చాం. ఉద్యోగుల డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్ లు గత పాలకులు వాడేసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రూ.7,500 కోట్లు చెల్లించాం. అంగన్వాడీ , ఆశాలకు రూ. లక్షా5 0 వేల మేర లబ్ధి చేకూర్చేలా గ్యాట్యుటీ ఇచ్చాం. నవజాత శిశువులు కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు తెస్తున్నాం. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు...రండి అని చెప్పాను. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఒక్కరూ ఇద్దరికంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలి.

### కోనసీమ ఒకప్పుడు అందాలసీమ

కోనసీమ ఒకప్పుడు అందాలసీమ. ఇక్కడ తలసరి ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం, అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుంది. ఆక్వా పెంపకం, కొబ్బరి తోటల సాగుతో కొంత వరకే ఆదాయం వస్తోంది. పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి కావాలి. కోకో వేస్తే అదనపు ఆదాయం వస్తుంది. 90 వేల ఎకరాల్లో కొబ్బరి సాగువుతోంది. వీటిలో కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపవుతుంది. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెలు అందిస్తే వారు ఆర్థికంగా ఎంతోకొంత సంపాదించుకుంటారు. వీరికి సాయంపై చర్యలు తీసుకుంటాము. ఈ జిల్లాకు నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుంబంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే . టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశాను.

### తప్పు చేస్తే తాట తీస్తా

ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు. మేమొచ్చాక ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశాం. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేద్దామనుకుంటున్నారు. వారి ఆటలు సాగనివ్వను.

### గోదావరి మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల సాయం

పల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంక బ్రిడ్జ్ నిర్మాణం చేపడతాము. కుండలేశ్వరం ఫ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తాం. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం. నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బీసీ రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నాను. ఇటీవల గోదావరిలో స్నానానికి వెళ్లి విద్యార్థుల మృతి బాధించింది. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తాము.

### పీ4తో పేదరిక నిర్మూలన

**మడికి లక్ష్మి, చెయ్యేరు :** నా భర్త కేన్సర్ తో చనిపోయాడు. నాకు ముగ్గురు ఆడపిల్లలు. నాకు సొంత ఇల్లు కూడా లేదు. పూట గడవడం కష్టంగా ఉంది. వితంతు పింఛను ఇప్పించి, ఇల్లు కట్టించండి.

సీఎం బీ మడికి లక్ష్మి భర్త కేన్సర్ తో చనిపోవడం బాధిస్తోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మెరుగైన సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నాము. లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆమెకు పెన్షన్ తో పాటు ఇల్లు కూడా కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.

**సాగేంద్ర రావు, మార్గదర్శి :** మేము చిన్న కుటుంబం నుంచి వచ్చాము. ఆక్వాలో సంపాదించాము. పేదలకు సాయం చేయాలని అనుకుంటున్నాము. మడికి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక చేయూత అందిస్తాము. ఆమె ముగ్గురు పిల్లల చదువు, వైద్య ఖర్చు లు నేను భరిస్తాను.

**సత్యవతి, చెయ్యేరు :** నా భర్త ఇస్త్రీపని చేస్తాడు. మాకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నాము.

**రామరాజు, మార్గదర్శి :** లి సత్యవతి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయడానికైనా మేము

## పి 4 ద్వారా ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి





**ముమ్మిడివరం, కాట్రేనికోన మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం పి 4 ద్వారా ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవి తానికి ప్రగతి కొరకు బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు దత్తత నిచ్చే కార్యక్రమం ద్వారా స్వర్ణ ఆంధ్ర ఏ 2047 దిశగారాష్ట్ర ప్రభుత్వం సమాజంలో వున్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికై ప్రభుత్వ, దాతల, ప్రజల భాగ స్వామ్యం ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి కోనసీమ జిల్లాలో శ్రీకారం చుట్ట డానికి, ఒకటో తేదీ ఆదివారం కావున సామాజిక భద్రతా పింఛన్లు ఒకరోజు ముం దుగానే పంపిణీ కార్యక్ర మాలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి సిహెచ్ గున్నేపల్లి లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. హె లిప్యాడ్ నందు జిల్లా ఇన్చార్జి మంత్రి కె అచ్చే న్నాయుడు మంత్రులు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పి రాజశేఖర%శీ% శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు, బండారు సత్యానంద రావు, గిడ్డి సత్యనారా యణ, దేవ వరప్రసాద్ చిన్న రాజప్ప, అంచనాల కమిటీ చైర్మన్ మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, చైతన్య రాజు మాజీ జిల్లా పరిష త్ చైర్మన్ నామాన రాంబాబు అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు సర్పంచ్ దొరబాబు నాయకులు పి నారాయణరావు, అల్లా నవీన్ కుమార్, మెట్ల రమణబాబు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డీవో అఖిల ఎస్పీ బి కృష్ణారావు, ముఖ్యమంత్రివర్యులు పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తదితరులు ఘన స్వాగ తం పలికిన వారిలో ఉన్నారు.

ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు బుచ్చిబాబు మాట్లాడుతూ, పేదల సేవలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనితీరు ఎప్పుడూ ఆదర్శం అన్నారు. పేదల సేవలో – ప్రజా వేదిక కార్యక్రమం కాట్రెనికోన మండలం చెయ్యరు గ్రామంలో చేపట్టడం పట్ల కృతజ్ఞతలు గ్రామ ప్రజలు తరపున వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను విడుదల చెయ్యడం ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వివరాలు తెలియ చేస్తూ, జలజీవన్ మిషన్ కింద రూ.18 కోట్లతో చెరువుల అభివృద్ధి, పైపు లైన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మత్స్య కార భరోసా కింద ఇస్తున్న రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని రూ.20 వేలకు పెంచి రూ.24 కోట్ల రూపాయల అందచేశామన్నారు. ఓ ఎన్ జీ సీ ద్వారా మత్స్య కార కుటుంబానికి ఒకొక్కరికి రూ.63,963 లు చొప్పున రూ.133 కోట్ల పరిహారం అందించడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధి కింద 175 మందికి రూ.16 కోట్ల 70 లక్షల ఆర్థిక సహాయం, వెనుకబడిన వర్గాల మహిళల కోసం 10 శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా 1400 మహిళలకి ఉచిత శిక్షణ కుట్టు మిషన్లు, 40 గోశాలాలు , రూ.3 కోట్లతో నీటి తొట్టెల నిర్మాణం, పల్లంకుర్రు, నగర పంచాయతీ లలో రూ.6.75 కోట్లతో రెండు సబ్ స్టేషను కు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియ చేశారు. ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అలుపెరగని యోధులు గా మీరు ఎప్పుడూ మాకు ఆదర్శం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు దిశగా అడుగులు వేయడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆక్వా సాగు చెయ్యడం బోడసుకుర్రు చెరువు నిర్వీర్యం అయి నిరుపయోగంగా మారిందని, గతంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.18 కోట్లతో అభివృద్ధికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అయితే ఎన్నికల తర్వాత గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వైఖరి వలన పనులు చేపట్టలేదన్నారు. ఈ చెరువును అభివృద్ధి చేయడం వల్ల ఈ నియోజకవర్గం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకి పరిష్కారం కానుందని తెలిపారు. ఆ పనులు చేపట్టాలని, ఇంకా పూర్తి కావలసి ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని శాసన సభ్యులు కోరారు. ఉపాధిహామీ కూలీలతో మమేకం అవ్వడం, సమస్యలను పరిష్కారం కోసం తీసుకున్న చర్యలపై గ్రామ ప్రజలు తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు




ముమ్మిడివరం నియోజకవర్గం, చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు





ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం సిహెచ్ గున్నేపల్లి గ్రామం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలిశారు.










డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

ఆదివారం 01 జూన్ 2025

# అమలాపురం పట్టణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం







**అమలాపురం మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారు,ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు గారు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ గారు, యెడిద శ్రీను గారు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు గారు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి గారు, మాజీ జేపీటీసీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి గారు, దున్నాల దుర్గా గారు, వలవల శివరావు గారు, సుమన్ వర్మ గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జూన్ 3న జరిగే సైకిల్ ర్యాలీ ని విజయవంతం చేయండి



**మలికిపురం మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆరోగ్యం కోసం సైకిల్ తొక్కుదాం,పర్యావరణం కోసం సైకిల్ తొక్కుదాం అనే నినాదంతో జూన్ 3 వ తేదీన ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా హెల్దీ సైక్లింగ్ గ్రూపు ఆధ్వర్యంలో మలికిపురం డిగ్రీ కళాశాల ప్రాంగణం నుంచి సఖినేటిపల్లి మూడు తూములు సెంటర్ వరకు తిరిగి మలికిపురం గాంధీ బొమ్మలు వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వహులు తెలిపారు. ఈ సందర్భంగా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల లో శనివారం సమావేశం నిర్వహించారు. సైకిల్ లవర్స్,ఆరోగ్యాభిలాషులు,వాకర్స్ తమ తమ సైకిళ్ళు తో విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నిషేధం కోసం స్టీల్,రాగి బాటిల్స్ తో మంచినీళ్ళు తెచ్చుకోవాలని ,తెల్లని దుస్తులు ధరించి హాజరుకావాలని నిర్వహులు తెలిపారు. ర్యాలీ ప్రారంభ సమయం 3 వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటలకు హెల్దీ సైక్లింగ్ గ్రూప్ తరపుననక్కా రమేష్,వివేకానంద ప్రసాద్,తాడి సహదేవ్,పోలిశెట్టి గణేష్,నల్లి శివ,బోనం రాజు తెలిపారు.

# సంక్షేమ ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం

## - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట, మే 31, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం, వానపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఫించన్ల నగదు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో ముందంజలో ఉన్న కూటమి ప్రభుత్వం పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో జూన్ 1వ తేదీన సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసిందన్నారు. ఇదే చంద్రబాబు నాయుడు పరిపాలనకు ముందుచూపుకు నిదర్శనం అని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయులదే గురు తర బాధ్యత





**మలికిపురం మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతమైన సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర అధ్యాపకులదేనని మలికిపురం ఏ ఎఫ్ డి టి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.వి సత్యనారాయణమూర్తి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సోమశేఖరరావు లు పేర్కొన్నారు. మలికిపురం ఏఎఫ్ పిటి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసి శనివారం పదవి విరమణ చేసిన ముప్పర్తి వీర వెంకట సత్యనారాయణ పదవీ విరమణ సన్మానోత్సవ సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యాపకులు ఆర్వి రామరాజు కెవి సత్యనారాయణ ఎస్ఎంఎస్ రాజు కేసరి సత్యనారాయణ డాక్టర్ జేసు రత్నం సుంకర వెంకటరత్నం డాక్టర్ కేవీ ఆనంద్ మంగిన రంగనాథరావు తదితరులు ప్రసంగించారు మేనేజ్మెంట్ అధ్యాపకులు పూర్వ విద్యార్థులు స్నేహితులు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు జాన శంకర్రావు స్థానిక సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి తులసి భాస్కరరావు తదితరులు మాట్లాడారు.

# నేటి నుంచి రేషన్ షాపుల్లోనే రేషన్ సరుకుల పంపిణీ

## - డీలర్లు నిబంధనలు పాటించాలి- తహశీల్దార్ ముక్తేశ్వరరావు

**రావులపాలెం, మే 31, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుంచి చౌక ధరల దుకాణాల్లోనే రేషన్ సరుకులను నిబంధనలకు అనుగుణంగా పంపిణీ చేయాలని రావులపాలెం తహశీల్దార్ బి. ముక్తేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండియు వాహనాలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పాత పద్ధతిలోనే రేషన్ షాపులు ఇకపై నిర్వహించబడతాయని తెలిపారు. కార్డుదారులు దుకాణాలకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాలని సూచించారు. అయితే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు 5వ తేదీ లోపు ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయాలని అన్నారు. పంపిణీలో పారదర్శకత పాటించాలని డీలర్లను ఆదేశించారు. రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం ప్రతినెల 15వ తేదీ లోపు పూర్తిచేయాలని ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలన్నారు. కార్డదారులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. మొదటిరోజు ప్రజా ప్రతినిధులను పిలిచి వారి సమక్షంలో ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలన్నారు అలాగే రేషన్ షాపుల్లో ప్రభుత్వమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రతి షాపు వద్ద ధరలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, తూకం సక్రమంగా నిర్వహించాలన్నారు. రేషన్ దుకాణాలు ఎవరికి కేటాయిస్తే వారి కుటుంబ సభ్యులే నిర్వహించాలని ఇతరులకు అప్పజెప్పరాదని, ఒక వ్యక్తికి ఒకటి కన్నా ఎక్కువ షాపులు ఉండరాదని అలాంటి షాపులు ఉన్నట్టయితే వారిని తొలగించి వీఆర్వో, వీఆర్ఎలకు బాధ్యతలు అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా అవకతవగలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.ఓ. వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రవి కుమార్ రెవిన్యూ అధికారులు, రేషన్ షాప్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల ఐక్యతకు నిదర్శనం మహానాడు సూపర్ సక్సెస్


## - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, మే 31, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కడపలో మూడు రోజుల పాటు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం సూపర్ సక్సెస్ కావడం పార్టీ శ్రేణుల ఐక్యతకు నిదర్శనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల సమస్యల పట్ల, సంక్షేమం పట్ల పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ పూర్తి నిబద్ధతతో ఉన్నారని తెలిపారు. మహానాడు వేదికగా ఇదే విషయాన్ని చంద్రబాబు వెల్లడించారని చెప్పారు. కార్యకర్తల సమస్యలకు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కారం కోసం కృషి చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. అలాగే కడపలో జరిగిన మహానాడును జయప్రదం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు సత్యానందరావు ధన్యవాదాలు తెలిపారు.

# వైయస్ఆర్ సిపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా తోట శ్రీ రాంజి



**గోకవరం మే:31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ మంత్రివర్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి తోట నరసింహ తనయుడు తోట శ్రీ రాంజీని నియమిస్తూ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ముఖ్యంగా వైసిపి యువత లో ఆనందం వెల్లివిరిసింది. తండ్రికి తగ్గ తనయుడిగా తోట శ్రీరామ్ జీ పార్టీని సమన్వయం చేస్తూ చురుగ్గా ముందుకు కదులుతున్న తీరు సీనియర్ రాజకీయ నాయకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పెదనాన్న తోట వెంకటాచలం ఎమ్మెల్యేగా, అలాగే తండ్రి తోట నరసింహం ఎమ్మెల్యే గా,మాజీ మంత్రిగా, మాజీ ఎంపీగా,పార్టీ జిల్లా అధ్యక్షులుగా, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ గా మరియు తాత మెట్ల సత్యనారాయణ మాజీ మంత్రిగా ఉభయగోదావరి జిల్లాలో రాజకీయంగా ఒక ముద్ర వేశారు. విలువలతో కూడిన వారి రాజకీయ వారసత్వాన్ని నిలబెడుతూ వారి ఔన్నత్యానికి తగ్గట్టుగా తోట శ్రీరాంజి చాలా హుందాగా రాజకీయాలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు తోట శ్రీరాంజీ పనితీరు కొనియాడుతున్నారు. తండ్రి తోట నరసింహం తో కలిసి నియోజకవర్గం అంతా విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులకు భరోసానిస్తున్న తోట శ్రీరాంజీ ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయి పదవితో గౌరవించడం చాలా సంతోషాన్నిన్నిచ్చిందని జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

# పేదల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట...

## -కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడ మే 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకునిమాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని వలసపాకల,వాకలపూడి, గైగోలుపాడు, పి.వెంకటాపురం, రమణయ్య పేట తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛనుదారులకు పింఛను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమం గా ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను ప్రతినెల లబ్ధిదారులకు అందిస్తున్నారని, జూన్ 1ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం దన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తోన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో 'స్పౌజ్ కేటగిరీ పింఛన్లు' పేరిట పింఛను పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు స్పౌజ్ కేటగిరీ కింద మరుసటి నెల నుంచే పింఛన్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని,వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్,డప్పు కళాకారులకు,కళాకారులకు గతంలో 3వేలు ఇచ్చేవారన్నారు. దానికి అదనంగా వెయ్యి పెంచి 4వేల రూపాయలు అందిస్తున్నామని ,దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులు కు గతంలో 3వేలు ఇచ్చే వారని దానిని 6వేల కు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతపూడి రామకృష్ణ,ఏడుకొండలు, చల్మజి, సూరిబాబు,వీరబాబు, పాలిక సతీష్,సీతారామయ్య, బుంగా సింహాద్రి, పంపన కన్నా రావు, మహేష్,బొజ్జా సాంబ శివరావు,శివ,సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబును కలిసిన బాబి



**కాకినాడ,మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు చంద్రబాబు విచ్చేసారు. దీంతో వందలాదిమంది కేడర్ తో బాబీ ముమ్మిడివరం తరలివెళ్లారు. ముమ్మిడివరం గ్రామంలో చంద్రబాబును కలిశారు. మూడు రోజుల మహానాడు విజయవంతం పై చంద్రబాబును అభినందించారు. అదేవిధంగా రూరల్ నుంచి మహానాడుకు తరలివచ్చిన కార్యకర్తల గురించి ,రూరల్ లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన చంద్రబాబుకు వివరించారు. జనసేనకు చెందిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, బీజేపీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని బాబీ తెలిపారు. తన ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయనని సి ఎం చంద్రబాబు అభినందించి ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని సూచించారని బాబి వెల్లడించారు.

# వర్షం ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**-రూ.కోటి 20 లక్షల సీఎస్ఆర్ నిధులతో పైపులైన్, పంపింగ్ స్టేషన్ -41వ వార్డు పర్యటనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** నగరంలోని 41వ వార్డు పరిధిలోని కోటిలింగాల పేటలో వర్షం కురిస్తే గంటల కొద్దీ నీట మునిగే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఈ సమస్య ఉందని అందరికీ తెలుసు... కానీ పరిష్కరించడంలోనే నిర్లక్ష్యంగా వ్యవహరించారని, గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో ఇక్కడ జరిగే రథోత్సవానికి పార్టీ ప్రజాప్రతినిధి వచ్చి రథం ఎక్కి పూలు చల్లించుకున్నారని కాని సమస్య మాత్రం అలాగే వదిలేశారని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఆ ఐదేళ్ళు వైసీపీ వారైనా, ఇప్పుడు తాను అయినా ఈ పది నెలల్లో కార్పొరేషన్ నిధులతో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. అయితే ఇక్కడ విశిష్టత ఏమిటంటే పేపరు మిల్లు సీఎస్ఆర్ నిధులు రూ.కోటి 20 లక్షలతో పైపులైన్ వేసి కొత్త పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. గతంలో వైసీపీ ప్రజాప్రతినిధి ఇలా చేయకుండా పేపరు మిల్లువారితో మంతనాలు జరిపి వారి నుంచి బ్యాగులను తీసుకున్నారు తప్ప కోటిలింగాల పేట ప్రజల ముంపు సమస్య తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక కోటి 20 లక్షల సీఎస్సార్ ఫండ్స్‌తో అంబేద్కర్ విగ్రహం దగ్గర టింబర్ మర్చంటు యార్డు దగ్గర మేజర్ డ్రైనుకు ఈ పైపులైన్ కలిపి వర్షం నీరు త్వరగా వెళ్ళి పోయేలా చేస్తున్నామని వివరించారు. అదనంగా ఇంకో పంపింగ్ స్టేషన్ పెట్టడం వల్ల వర్షం నీరుతోపాటు చుట్టుపక్కల నుంచి డ్రైన్ వాటర్ ఇక్కడకు వచ్చినప్పుడు నీరు త్వరగా వెళ్ళిపోయేలా చేస్తున్నామని, ప్రజలు ఇది గమనించాలని కోరారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ అండ్ బి కంపోస్టు యార్డు ఎదురుగా ఉన్న కమ్యూనిటీ హాలు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించుకున్నామని ప్రస్తుతం దాని పరిస్థితి చాలా దయనీయంగా ఉందని విచారం వ్యక్తంచేశారు. వైసీపీ పాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, రాత్రి పూట ఆ కమ్యూనిటీ హాలులోకి దుండగులు వెళ్ళి పరికరాలన్ని పట్టుకు పోయారని, అద్దాలు పగలగొట్టి ఇష్టానుసారంగా చేశారని ఆయన చెప్పారు. పేపరు మిల్లు వారి సహకారం తీసుకుని దాన్ని కూడా రెన్నోవేట్ చేస్తున్నామని ఆయన తెలిపారు. అదికాకుండా రూ.36 లక్షలతో బీసీ ఎస్సీ హాస్టల్స్ రెన్నోవేట్ చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తాను నెగ్గిన వెంటనే రూ.50 లక్షలతో ఆ బీసీ హాస్టల్లో మరుగుదొడ్లు బాగు చేయించామని ఆయన గుర్తు చేశారు. సుమారు రూ.2.5 కోట్లు సీఎస్సార్ నిధులు ఈ పది నెలల్లో తీసుకు వచ్చామని ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి, దీనిని ప్రజలు గమనించాలని కోరారు. బలహీనవర్గాలు నివసిస్తున్న ప్రాంతాలకు కూటమి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, బీసీ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధిగా తనపై ఆ బాధ్యత ఉందని, ఆ బాధ్యత సక్రమంగా నిర్వహిస్తున్నానని ఆయన చెప్పారు. పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు ఇప్పటికే ఎంపీ పురంధేశ్వరి రూ. 80 లక్షలు గత సంవత్సరం సీఎస్సార్ ఫండ్ ఇచ్చారని, ఈ ఏడాది అదనంగా మరో రూ 80 లక్షలు అంటే రూ.కోటి 60 లక్షలు ఆమె ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం రూ. 80 లక్షలకు టెండరూ పిలిచారని త్వరలో పనులు ప్రారంభిస్తారని, ఈ సంవత్సరం 80 లక్షలు శాంక్షన్ అయ్యాయని పేపరు మిల్లు వారిని రూ. 80 లక్షలు మేచింగ్ గ్రాంటుగా అడిగామని, అది కూడా శాంక్షన్ చేశారని చెప్పారు. సుమారు రూ.2.40 కోట్లతో పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలును అభివృద్ధి చేసే బాధ్యత కూటమి తీసుకుంటాదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎండియు వాహనాల తొలగింపు దారుణం

**-రోడ్డున పడ్డ 18,600 కుటుంబాలు -ఎండియు ఆపరేటర్ల నిరసన ర్యాలీలో మాజీ ఎంపీ భరత్**





**రాజమహేంద్రవరం, మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** రేషన్ సరుకులను నేరుగా ఇంటికే చేర్చాల్లన్న మంచి లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ ఎందుకు తొలగించాల్సి వచ్చిందని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ఎండియు (మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్) రేషన్ పంపిణీ చేసే వాహనాలను గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేయడం వలన మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, ఎండియు ఆపరేటర్ల జిల్లా యూనియన్ ఆధ్వర్యాన మెయిన్ రోడ్డులో శనివారం ర్యాలీ నిర్వహించారు. రేషన్ వాహనాల డ్రైవర్లు, హెల్పర్లు పాల్గొన్న ఈ ర్యాలీలో మాజీ ఎంపీ భరత్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎపి ఎండియుల ఐక్యత వర్ధిల్లాలి, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, మాకు న్యాయం చేయాలి అంటూ నిరసన కారులు నినదించారు. ఈసందర్బంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన గత నాలుగు సంవత్సరాలు కాలంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల 600 మంది ఎండియూ వ్యాన్లపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తుచేసారు. నేరుగా రేషన్ ఇంటికి చేర్చే విధానంతో చాలామంది వృద్ధులు, మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం జూన్ 1 నుంచి ఎండియూ వ్యాన్లు తొలగిస్తున్నట్లు ప్రకటించడంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 9,300 మంది నిరుద్యోగులుగా రోడ్డున పడ్డారని భరత్ ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎండియు ఆపరేటర్లకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 2027 వరకు ఎండీయూ వ్యాన్లు నిర్వహించుకునేందుకు అనుమతులు ఉన్నప్పటికీ ఉన్నఫళంగా తొలగించడం దారుణమన్నారు. ఇప్పటికే ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించి లంచ్ మోషన్ మూవ్ చేసినట్లు భరత్ ప్రస్తావించారు. హై కోర్టు కూడా వివరణ కోరిందని, అయితే ప్రభుత్వం తరపున పెద్దఎత్తున లాయర్లు కోర్టుకి వచ్చి, ఇది ప్రభుత్వ విధానమని, ఖర్చు అదా అవుతుందని, అందుకే మూడు వారాలు గడువు కావాలని కోరారని, అయితే లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశిస్తూ ప్రభుత్వానికి మూడు వారల గడువు ఇచ్చిందని వివరించారు. న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చడం లేదు సరికదా ప్రతి వర్గాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేసారు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోందని, అయితే ఏ వర్గం ప్రజలు అయినా సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. తల్లికి వందనం అని చెప్పి , ప్రతితల్లికి పంగనామం పెట్టారని, విద్యార్థులందరికీ ఫీజు రీఎంబర్స్ మెంట్ చేస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదని విమర్శించారు. పెట్టేవాళ్లమే తప్ప కడుపులు కొట్టేవాళ్ళం కాదని పదేపదే చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను పక్కన పెట్టేశారని ధ్వజమెత్తారు. వలంటీర్ల గురించి పవన్ కళ్యాణ్ కూడా స్పందించాలన్నారు. వాలంటీర్లకు పదివేలు జీతం ఇస్తామని చెప్పి ఏమిచేశారని ఆయన నిలదీశారు. రేషన్ డీలర్లకు ఎండియు ఆపరేటర్లు ఒక చెక్‌గా ఉన్నారని, అలాగే ఎండియు ఆపరేటర్లు అక్రమాలు చేస్తే రేషన్ డీలర్లు అడ్డుకుంటారని ఇలా ఒకరికొకరు అవకతవకలు చేయకుండా ఉండేదని అయితే ఇప్పుడు ఎండియు ఆపరేటర్లను తీయడం వలన చెక్ పోయిందని భరత్ అన్నారు. 29వేలమంది రేషన్ డీలర్లు ఉండగా, మరో ఆరువేలమందిని కొత్తగా తీసుకుంటున్నారని, అయితే తెలుగుదేశం నాయకులు, అనుయాయులకు కట్టబెట్టడానికి ఎమ్మెల్యేలు లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ, జేబులు నింపుకునే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్క రేషన్ డిపోకు ఐదు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి కూడా వచ్చిందన్నారు. దీన్ని బట్టి ఎమ్మెల్యేలు ఎక్కడా వదలకుండా ఎక్కడబడితే అక్కడ దోచుకునే వ్యవస్థను ఇంతవరకు ఎక్కడా చూడలేదని భరత్ వాపోయారు. ఎండియు ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం అన్యాయంచేస్తూ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడడం దారుణమన్నారు. ఎండియు ఆపరేటర్లు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని, న్యాయం జరిగేవరకు పోరాడతామని చెప్పారు. రుడా మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్సిపి మాజీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధర్, వైఎస్ఆర్సిపి కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్ప ఆది నారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వైసిపి నాయకులు మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, సంకిస భవాని ప్రియ, బిల్డర్ చిన్న, ముప్పన శ్రీను, తిరగాటి దుర్గ, గుడాల ప్రసాద్, సాల సావిత్రి, అనంతలక్ష్మి, అను యాదవ్, కృష్ణవేణి, అనురాధ, ఎండియు ఆపరేటర్ల యూనియన్ నాయకులు అరే చిన్ని, గారా శ్రీనాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ

**-జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి.**



**భీమవరం: మే31(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి. శనివారం తాడేపల్లిగూడెం పట్టణంలోని మిలటరీ కాలనీ, రూరల్ మండలం వెంకట రామన్నగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సెక్రటరీ మరియు పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ ఈరోజు ఉదయం నుండి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రశాంత వాతావరణంలో అర్హులైన వారందరికీ సిబ్బంది పింఛన్ పంపిణీ చేస్తున్నరన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో అర్హులైన వారికి ఒకరోజు ముందుగానే పింఛను అందజేయటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 2,23,675 మంది లబ్ధిదారులకు రూ.96.73 కోట్ల ను 4,600 మంది సిబ్బందితో ఈరోజు ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని సాయంత్రం కల్లా పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 1/12/2023, నుండి 31/10/2024 కాలంలో పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన భర్త పెన్షన్ పెండింగ్ ను భార్యకు ఇవ్వడం జరుగుతుందన్నారు .జిల్లాలో సుమారు మూడువేల మందికి ఈ నెల 12వ తేదీన పెన్షన్ బకాయిలను అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.1000 పింఛను పెంచి ఇస్తున్నదని, రెండవది దీపం-2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, మూడవది తల్లికి వందనం పథకం త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా నడుపుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మెయిన్ కెనాల్ లో కొనసాగుతున్న పూడికి తీత పనులను జిల్లా ప్రత్యేక అధికారితో కలిసి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పరిశీలించారు. తొలుత తాడేపల్లిగూడెం పట్నంలోని మిలిటరీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఖతీబ్ కౌసర్ భానో, డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి బి.సుజాతరాణి, కమిషనర్ ఎం. ఏసుబాబు, ఏపీఓ పి.మురళీకృష్ణ, తహాసిల్దార్ ఎం.సునీల్ కుమార్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అహిల్యబాయి హెూల్కర్ 300వ జయంతి





**రాజమహేంద్రవరం, మే 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** పుణ్య శ్లోక అహిల్యబాయి హెూల్కర్ 300 జయంతి సందర్భంగా రాజమండ్రి బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.30గంటలకు వై జంక్షన్ నుండి మంజీరా హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మంజీరా హాల్‌లో అహిల్యాబాయి హెూల్కర్ 300 జయంతి సుమారు 3000 మంది మహిళామణులతో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారులు సంస్కృత కార్యక్రమాలతో అతిథులను అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి అరుణ్ సాహూ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎక్స్ ఎమ్మెల్సీ మాధవ్‌లు అహిల్యాబాయి హెూల్కర్ జీవిత విశేషాలు, ఆవిడ పునరుద్దించిన దేవాలయాలు, సాహసోపేత కార్యక్రమాలు గురించి కూలంకషంగా కార్యకర్తలకు వివరించారు. ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిర్మల, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దిపాటి రజనీ, పన్నాల లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జి, తపన చౌదరి, పరిమి రాధా, అడబాల రామకృష్ణ, ఉన్ని కృష్ణన్, కృష్ణ భగవాన్, రొంగల గోపి శ్రీనివాస్, కోడూరి లక్ష్మీనారాయణ, క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్, కందుకూరి మనోజ్, పొట్లూరి రామ్మోహన్ రావు , కురగంటి సతీష్, జిల్లా మీడియా ఇంచార్జ్ వీర వీరాంజనేయులు, కందికొండ రమేష్, ఏనాపూ ఏసు, కాలేపు సాయి , కాకరాల పవన్ కుమార్, చింతపల్లి సతీష్, పొన్నంగి పవన్, రవిశంకర్, డాక్టర్ ఉమా దేవి, ఆశిష్, ఖయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

**-23 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్, సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం మే 31,(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** పేదలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శనివారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజిబాబు పెళ్లిరోజు సందర్భంగా దాతల సహకారంతో 22 మందికి స్కాలర్ షిప్స్, ఒక విద్యార్థికి సైకిల్ ను ఎమ్మెల్యే అంజిబాబు చేతులమీదుగా అందించి మాట్లాడారు. ప్రతిభను ప్రతిభావంతులను ప్రోత్సహించాలని, విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదని, తమ దృష్టికి వస్తే వారి ఉన్నత చదువులకు సహకరిస్తామని అన్నారు. విద్యతోనే దేశ ప్రగతి అని, దాతలందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణంలోని ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు 22 మందికి (ఒక్కొక్కరికి రూ 3 వేలు చొప్పున) రూ 66 వేలు, ఒక విద్యార్థికి సైకిల్ ను భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు సహకారంతో అందించామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, భీమాల శ్రీరామ్మూర్తి, వబిలిశెట్టి రామకృష్ణ, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, చల్లా రాము, కొప్పినిడి బాబీ, యాసా అనిల్, పోకల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ సింహాసనానికి శాశ్వత రారాజు కృష్ణ

**-భీమవరం సూపర్ స్టార్ట్ కృష్ణ జయంతి సందర్భంగా అన్నదానం**



**భీమవరం మే 31,(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** వెండితెర నట శిఖరం తెలుగు సినీ సింహాసనానికి శాశ్వత రారాజు సూపర్ స్టార్ కృష్ణ అని టౌన్ వైడ్ కృష్ణ ప్యాన్స్ అధ్యక్షులు వర ప్రసాద్ అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా భీమవరం మల్టీప్లెక్స్ పక్కన కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ బోణం వరప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయన మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో అందరికి గుర్తుండిపోయే పేరు సూపర్ స్టార్ కృష్ణ అని, రకారకాల పాత్రలతో అలరించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని, అయన భౌతికంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనంతరం 680 మంది పేదవారికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ అభిమానులు వంకల బోస్ యాదవ్, నులు హరి కుమార్, మీసాల శ్రీనివాస్, ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**ఎటపాక, మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఎటపాక పంచాయతీలోనీ చెన్నంపేట గ్రామంలోరంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాటి చలపతిరావు మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు ఆదివారం కావడం వల్ల జూన్ నెలకి సంబంధించిన పెన్షన్ మే 31వ తేదీ శనివారం నాడు పంచి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం చర్యలు చేపట్టి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే జూన్ 12వ తేదీన తల్లికి వందనం స్పౌజ్ పింఛన్ల పంపిణీ అలాగే అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ నెలలోనే ఇస్తారని ఆగస్టు 15 నుండి మహిళలకు బస్సు ఫ్రీ పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తుల చేతుల మీదుగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహ ప్రెస్ క్లబ్



**కోరుకొండ, మే 31 (తెలుగు రాష్ట్రం విలేకరి)** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ కోరుకొండ ప్రెస్ క్లబ్ ప్రారంభమైనది. ఈ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముందుగా వారందరికీ శుభాకంక్షాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పరితపించేవారు పాత్రికేయులు అని కొనియాడారు. ఈ రోజు ప్రారంభమైన ఈ ప్రెస్ క్లబ్ కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన వంతు విరాళంగా లక్ష రూపాయలు ప్రకటించారు. ఎన్నో ఏళ్ళుగా పాత్రికేయులు ఏలాంటి పథకాలకు నోచుకోలేదని, త్వరలోనే ఈ కూటమి ప్రభుత్వంలో పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ కోసం ప్రత్యేకంగా ఒక స్టలం, పాత్రికేయులకు ఇళ్ళ స్టలాలు కూడా ఇచ్చేందుకు కృషి చేస్తామని ఈ సందర్భముగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి చౌకడిపోల వద్దే రేషన్ సరుకులు-తహసిల్దార్ ప్రమద్వర



**చింతలపూడి, మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** జూన్ ఒకవట తేదీ నుండి రేషన్ డిపోల వద్దే రేషన్ సరుకులను రేషన్ కార్డు దారులు తీసుకోవాలని చింతలపూడి తహసిల్దార్ డిఎల్ ప్రమద్వర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు ను రేషన్ చౌక డిపోల వద్దే అందిస్తున్నట్లు, అందులో భాగంగా చింతలపూడి మండలంలో ఉన్న రేషన్ కార్డు దారులు తమ కు గతంలో కేటాయించిన రేషన్ చౌక డిపోల వద్దకు వెళ్ళి ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల లోపు వెళ్ళి రేషన్ సరుకులను పొందవచ్చునని ప్రమద్వర తెలిపారు.అరవై ఐదేళ్లు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దే డీలర్లు వచ్చి సరుకులను అందిస్తారని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి అనినేటి నుండి రేషన్ డిపోల వద్దే రేషన్ సరుకులను రేషన్ కార్డు దారులు తీసుకోవాలని చింతలపూడి మండల తహసిల్దార్ ప్రమద్వర అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డు దారులకు రేషన్ సరుకులు ను రేషన్ చౌక డిపోల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చింతలపూడి మండలంలో ఉన్న రేషన్ కార్డు దారులు తమకు గతంలో కేటాయించిన రేషన్ చౌక డిపోల వద్దకు వెళ్ళి ఉదయం ఆరు గంటల నుండి రాత్రి ఎనిమిది గంటల లోపు వెళ్ళి రేషన్ సరుకులు ను పొందవచ్చునని ప్రమద్వర తెలిపారు. అరవై ఐదేళ్లు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దే డీలర్లు వచ్చి సరుకులను అందిస్తారు అని అన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి అని తహసిల్దార్ ప్రమద్వర తెలిపారు. తహసిల్దార్ ప్రమద్వర తెలిపారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం



**జీలుగుమిల్లి, మే31(తెలుగు రాష్ట్రం విలేకరి):** ములగలంపల్లిలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవ సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ 04వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు మాట్లాడుతూ దేవాలయం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి గణపతి పూజ, శుద్ధి పుణ్యహవచనం ,స్వామి వారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం భక్తులచే నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ గాలి గోపురానికి, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, శాంతి కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ వార్షికోత్సవాన్ని గ్రామ ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసింది

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్.- మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మచిలీపట్నం రాష్ట్ర మంత్రి నగరంలోని వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.ప్రతి శుక్రవారం శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారన్నారు.ఇందులో భాగంగానే శనివారం ప్రజా దర్బార్ నిర్వహించామని ఇప్పటిదాకా 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటినిపంపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు.వచ్చే జూన్ నెల 12 వ తేదీన కొత్తగా 95 వేల మందికి పింఛన్లుఇవ్వబోతున్నామన్నారు.రేషన్ కార్డులు కూడా సరిచేసి కొత్తవి ఇవ్వడం జరుగుతుందన్నారు నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా సరిగా పంపిణీ కాకపోవడంతో వాటిని నిలుపుదల చేసి వచ్చే జూన్ నెల 1 వ తేదీ నుండి పూర్వ పద్ధతిలోనే చౌక దుకాణాల ద్వారా ఆ సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు వారికి వీలైన సమయంలో చౌక దుకాణాలకు వెళ్లి కావలసిన సరుకులు తెచ్చుకునే సౌలభ్యం ఉందన్నారు.పేదలకు కళ్ళు దెబ్బ తినకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిదశలో దీపం-1 పథకం కింద కోట్లాది గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు.వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల చదువు కోసం 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంఅందజేస్తున్నామన్నారు.అలాగే పట్టెడన్నం పెడుతున్న రైతన్నలను ఆదుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయలకు మరో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జోడించి మొత్తం 20 వేల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకారం అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరపల్లి అనిత, స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్,మోటమర్రి బాబా ప్రసాద్, ఎల్ వెంకటస్వామి బచ్చుల అనిల్ కుమార్ తదితర అనధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో శృతిమించుతున్న సెక్యూరిటీ గార్డ్ ల దౌర్జన్యం

### -రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కి ఫిర్యాదు చేసిన రోగులు -చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి

**మచిలీపట్నం మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్ ల దౌర్జన్యం ఎక్కువైందని రోగులు, రోగుల సహాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాసినంపాడు గ్రామం నుంచి గురువారం రాత్రి వైద్యం నిమిత్తం బట్రాజు నాంచారమ్మ ను మచిలీపట్నం ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. కాగా శు క్రవారం మధ్యాహ్నం రోగి భర్త బట్రాజు స్వాములు, కుమారుడు బట్రాజు అయ్యప్ప హోటల్ నుంచి భోజనం తెచ్చుకొని టు వీలర్ వెహికల్ ని పార్కింగ్ చేస్తుండగా సెక్యూరిటీ గార్డ్ కిరణ్ తో వివాదం ఏర్పడింది. బండి ఇక్కడ పెట్టకూడదనీ , వేరే చోట పెట్టుకోమని చెప్పగా బండి తీస్తుండగా, దర్భాసులాడినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా తమ చేతిలో ఉన్న భోజనం పార్సిల్ ను లాక్కొని దూరముగా విసిరేసి, రోగి భర్త,కుమారునిపై దౌర్జన్యం చేసాడని తెలిపారు. బాధితులు పెడన నియోజకవర్గం బాసినంపాడు గ్రామ వాస్తవ్యులు అవడంతో బందరు యాదవ సంఘ అధ్యక్షులు పల్లపాటి చినబాబు ని కలిసి జరిగిన సంఘటన ను తెలిపారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర గనులు,భూగర్భ, ఎక్సైజ్ శాఖ మాత్యులు మంత్రి కొల్లు రవీంద్ర వద్దకు బాధితులను తీసుకుని వెళ్లి మంత్రి కి అర్జీ ఇవ్వడం జరిగింది. దీనిపై మంత్రి తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కి సంఘ నాయకులు పల్లపాటి చినబాబు, దేవన బోయిన వెంకట కృష్ణారావు, బోయిన అంతర్వేది,చేబోయిన కోటేశ్వరరావు,మేకపోతులు పవన్,పెద్ది పోయిన సాంబ కృతజ్ఞతలు తెలిపారు.


## రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా మరోమారు జక్కంపూడి.

### - పలువురు అభినందనలు.



**కోరుకొండ మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా జక్కంపూడి రాజా మరోమారు ఎంపిక కావడంతో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రాజాకు అభినందనలు తెలియజేశారు. రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులుగా జక్కంపూడి రాజా,పార్టీలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమే దూసుకుపోతున్నారు. వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి మరో మారు జక్కంపూడి రాజాను పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రాజాను కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా రాజా వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే అంజిబాబు దంపతులకు పెళ్లిరోజు శుభకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**భీమవరం మే 31,(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), సత్యవాణి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శనివారం వారి నివాసంలో పట్టణ ప్రముఖులు, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికారులు శు భకాంక్షలు తెలియజేసారు. ఆదర్శ దంపతులు చిరకాలం ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నామని శుభాకాంక్షలు తెలుపుతూ శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ గుండా జయప్రకాష్, భీమాల శ్రీరామ్మూర్తి, వబిలిశెట్టి రామకృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, రెడ్డి సత్తిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, ముచ్చుకర్ల శివ, ముచ్చుకర్ల సుబ్బారావు, చల్లా రాము, లంకి చిన్ని, యాసా అనిల్, పోకల కిషోర్, కొప్పినిడి బాబీ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, చెరుకువాడ రంగసాయి, పోకల కిషోర్, చింతలపాటి బంగార్రాజు, రామకృష్ణ చౌదరి, ఆకుల కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి స్టేట్ యూత్ కార్యదర్శిగాబి బదిరెడ్డి గోవిందు.

### -ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం, మే 31.(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం నగర పంచాయతీలోని స్థానిక కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవిందు బాబు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరి బాబు ఆశీస్సులతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఎంపికయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి నిన్న శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా, నియోజకవర్గంలోని పలువురు నాయకులు, అభిమానులు, గోవిందు ఏలేశ్వరం మండలానికి చెందినప్పటికీ, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,అందరి వాడైన గోవింద్ కి ఈ పదవి రావడం సమంజసమేనని హర్షాతిరేకాలు తెలియజేయడం విశేషం.

## ప్రభుత్వ నిబంధనల మేరకే పౌరసరఫరాల డిపోలు పని చేయాలిబి

### -చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య.-ప్రత్తిపాడు నియోజకవర్గం.

**ఏలేశ్వరం, మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూచించిన సూచనలు ప్రకారమే పౌరసరఫరాల డిపోలు పనిచేయాలని, ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య సూచించారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా సూచనల మేరకు, శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం చైర్మన్ చాంబర్ లో డిపో డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలమండ సత్యవతి చలమయ్య మాట్లాడుతూ, ఇప్పటివరకు వాహనాలపై సరఫరా చేసిన బియ్యాన్ని డిపోలో సప్లై చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పౌరసరఫరాల డిపో డీలర్లు, ప్రజలకు ఉన్న మధ్య దూరాన్ని తొలగించవచ్చు అన్నారు. తమ విధులకు హాజరవుతున్న డీలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో 14 డిపోలు ఉండగా ఆయా డీలర్లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పేదలకు బియ్యాన్ని అందించే పౌరసరఫరాల డిపోలు సేవా తత్పరత కలిగి అంకితభావంతో పనిచేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో డిపో డీలర్లకు, కార్డు హోల్డర్లకు సంబంధం బాంధవ్యాలు దూరమయ్యాయని, వాటిని మరలా పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం సూచించిన ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు పౌర సరఫరాల డిపోలు తప్పనిసరిగా పనిచేయాలన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు విధిగా డిపోలు తెరిచి ఉంచాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల వారికి, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు తమ ఇంటి వద్దకే రేషన్ అందించే బాధ్యతను డిపో డీలర్లు తీసుకోవాలి అని అన్నారు.. ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, తొండారపు రాంబాబు, కార్యకర్తలు గునాపు అప్పలరాజు, జామి ఆదినారాయణ, రౌతు సుబ్బారావు, పైల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల అవగాహన

**కాకినాడ,మే 31 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**



కాకినాడ నగరంలో ట్రాఫిక్ 1,2 పోలీసులు ప్రతిరోజు 10 ప్రదేశాలలో హెల్మెట్ వాడకం ,రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం నగరంలోని టౌన్ హాల్ సెంటర్ లో వాహనాలు నిలిపివేసి వారందరికీ ట్రాఫిక్ 1 సిఐ నూని రమేష్ అవగాహన కల్పించారు .హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని సీఐ వారికి తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నామని వారికి ఒకటి నుంచి ఐదు రోజులు జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తున్నారని తెలిపారు. ట్రాఫిక్ భద్రత పాటించండి. సురక్షితంగా ఇంటికి వెళ్ళండి అంటూ సిఐ రమేష్ వారికి అవగాహన కల్పించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జూన్ 01, ఆదివారం 2025


# MPLను ప్రారంభించిన మహారాయమన్ సింధియా!

## IPL తరహాలోనే ప్రతి డాట్ బాల్‌కు ఒక మొక్క

మధ్యప్రదేశ్‌లో అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ అయిన MPL 2025.. ఈ సంవత్సరం 12వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ ఏడాది 7 పురుషుల జట్లు, 3 మహిళా జట్ల మధ్య పోటీ ఉంటుంది. అన్ని మ్యాచ్ లు గ్వాలియర్ లోని కొత్తగా నిర్మించిన మాధవ్ రావు సింధియా స్టేడియంలో జరగనున్నాయి. నిన్న ఇండోర్ లో టీమ్ రేవా జాగ్వార్స్ నిర్వహించిన కార్యక్రమంలో MPL చైర్మన్ మహానార్యమన్ సింధియా MPL గ్రీన్ ఇనిషియేటివ్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా MPL గేమింగ్ యాప్ ను కూడా ప్రారంభించారు.




### ప్రతి డాట్ బాల్‌కు ఒక మొక్క

IPL తరహాలో MPLలో కూడా ప్రతి డాట్ బాల్ పై ఒక మొక్క నాటుతామని టోర్నీ నిర్వాహకులు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ హరిత విప్లవం అవసరమని, ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం దేశం అంతటా జరుగుతోందని, MPL కూడా దాని బాధ్యతను అర్థం చేసుకుంటుందని సింధియా అన్నారు. అందువల్ల MPL రెండవ ఎడిషన్‌లో మధ్యప్రదేశ్ వాతావరణాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రతి డాట్ బాల్‌కు ఒక చెట్టును కూడా నాటుతామని అన్నారు. ఈ సందర్భంగా మహారాయమన్ సింధియా MPL క్రికెట్ గేమింగ్ యాప్‌ను కూడా ప్రారంభించారు. MPL క్రికెట్ క్లాష్‌ను ప్లే స్టోర్, ఐఫోన్ యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ గేమ్‌లో ఆటగాళ్ళు తమ ప్రొఫైల్‌ను ఎంచుకోవచ్చు. వారికి ఇష్టమైన MPL జట్టును తమదిగా చేసుకోవచ్చు.

### జ్యోతిరాదిత్య సింధియా సందేశం..

MPL గ్రీన్ ఇనిషియేటివ్, క్రికెట్ గేమింగ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా వీడియో ద్వారా సందేశం ఇచ్చారు. %వీూా% నిర్వహణపై, గ్రీన్ ఇనిషియేటివ్‌పై కేంద్ర మంత్రి అన్ని జట్టు యజమానులు, ఆటగాళ్లను ప్రశంసించారు.

# పంజాబ్ కింగ్స్‌ను భయపెడుతోన్న రోహిత్ వజ్రాయుధం.. ఇప్పటికే 4 జట్లు బలి..

ఐపీఎల్ 2025 లీగ్ దశ ముగిసి, ప్లేఆఫ్స్ సందడి మొదలయ్యింది. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంలో, ముఖ్యంగా కీలకమైన మ్యాచ్‌లలో విజయం సాధించడంలో రోహిత్ శర్మ పాత్ర ఎంతో కీలకమైనది. కెప్టెన్సీ భారం లేకపోయినా, ఒక ఓపెనర్‌గా రోహిత్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. రోహిత్ ఇప్పటివరకు నాలుగు అర్ధ సెంచరీలు సాధించి, నాలుగు ప్రత్యర్థి జట్లను టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడంలో పరోక్షంగా తన వంతు సహకారం అందించాడు. ఇప్పుడు క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉన్న ముంబై ఇండియన్స్ ఆశలన్నీ మరోసారి 'హిట్‌మ్యాన్' మీదే ఉన్నాయి.



ఈ సీజన్‌లో రోహిత్ శర్మ 14 మ్యాచ్‌లలో 410 పరుగులు సాధించాడు. రోహిత్ అత్యధిక స్కోరు 81. ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై సాధించిన ఈ 81 పరుగుల ఇన్నింగ్స్, ముంబై ఇండియన్స్‌ను క్వాలిఫైయర్ 2కు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషించింది. గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి, ఆ జట్టును టోర్నమెంట్ నుంచి బయటకు పంపిన సంగతి తెలిసిందే. దీంతో రోహిత్‌ఈ ఫామ్ ప్రత్యర్థి జట్లకు ఆందోళన కలిగిస్తోంది.

క్వాలిఫైయర్ 1లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు ఫైనల్‌కు చేరుకోవాలంటే పంజాబ్, ముంబై ఇండియన్స్‌ను ఓడించాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఈ సీజన్‌లో సాధించిన నాలుగు అర్ధ సెంచరీలలో, రెండు కీలకమైన మ్యాచ్‌లలో వచ్చాయి. చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ పై అతను మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. రాజస్థాన్ రాయల్స్ పై కూడా అర్ధ సెంచరీతో రాణించాడు.

# ఆర్సీబీ కప్పు గెలవకపోతే భర్తకు విడాకులిస్తానంటోన్న భార్య..

ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. క్వాలిఫైయర్ 1లో పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసి నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లిన ఆర్‌సీబీపై అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. ఎట్టకేలకు ఈసారి కప్ గెలుస్తుందని బలంగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో, ఆర్‌సీబీ అభిమానుల పిచ్చి పరాకాష్టకు చేరుకున్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

### ఆ పోస్టర్‌లో ఏముందంటే..

పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌లో, స్టేడియంలో ఒక మహిళా అభిమాని పట్టుకున్న పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు రంగు చీరలో ఉన్న ఆ మహిళ, పసుపు రంగు బ్యానర్‌పై పెద్ద అక్షరాలతో ఒక సంచలన ప్రకటన రాసింది. ఆ పోస్టర్‌పై "ఆర్‌సీబీ ఫైనల్ గెలవకపోతే, నేను నా భర్తకు విడాకులు ఇస్తాను" అని రాసి ఉంది. దాని కింద chiraiya_ho అనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ, KingKohli అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉన్నాయి.



## ముంబై, పంజాబ్ మ్యాచ్‌కు వర్షం ఎఫెక్ట్..

# క్వాలిఫైయర్ 2 రద్దయితే బెంగళూరును ఢీ కొట్టే జట్టు ఇదే..!




ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ ఉత్కంఠ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫైయర్ 1లో విజయం సాధించి నేరుగా ఫైనల్‌కు చేరుకోగా, గుజరాత్ టైటాన్స్‌పై ఎలిమినేటర్‌లో గెలిచిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌ను ఢీకొననుంది. ఈ మ్యాచ్ (క్వాలిఫైయర్ 2) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జూన్ 1, 2025న జరగనుంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం లేదా ఇతర అంతరాయాలు ఏర్పడితే ఎలాంటి నిబంధనలు వర్తిస్తాయి, రిజర్వ్ డే ఉందా లేదా అన్నది అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

### క్వాలిఫైయర్ 2కు రిజర్వ్ డే ఉందా?

అవును, క్వాలిఫైయర్ 2, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉంటుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్లేఆఫ్స్ (క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్, క్వాలిఫైయర్ 2, ఫైనల్) మ్యాచ్‌లకు వర్షం లేదా ఇతర కారణాల వల్ల అంతరాయం ఏర్పడితే, నిర్దిష్ట నిబంధనలు వర్తిస్తాయి. క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉండదు. కానీ, క్వాలిఫైయర్ 2, ఫైనల్‌కు మాత్రం రిజర్వ్ డే ఉంటుంది.

### రిజర్వ్ డే నియమాలు ఏమిటి?

సాధ్యమైనంత వరకు మ్యాచ్ పూర్తి చేయడానికి ప్రయత్నం: ముందుగా షెడ్యూల్ చేసిన రోజునే మ్యాచ్‌ను పూర్తి చేయడానికి అంపైర్లు అన్ని విధాలా ప్రయత్నిస్తారు. ఇందుకోసం మ్యాచ్ ప్రారంభ సమయాన్ని ఆలస్యం చేయడం, ఓవర్లను కుదించడం వంటి చర్యలు తీసుకుంటారు. ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సాధారణంగా 60 నిమిషాల అదనపు సమయం (వర్షం తర్వాత మ్యాచ్‌ను పూర్తి చేయడానికి) ఇస్తారు. అయితే, ఈ సంవత్సరం (2025) బీసీసీఐ ఈ సమయాన్ని 120 నిమిషాలకు పెంచింది. అంటే, వర్షం కారణంగా ఆలస్యం అయినప్పటికీ, మ్యాచ్‌ను పూర్తి చేయడానికి రెండు గంటల వరకు అదనపు సమయం ఉంటుంది.

కనీసం 5 ఓవర్ల మ్యాచ్: ఒక మ్యాచ్ ఫలితం రావాలంటే కనీసం ఇరు జట్లు ఐదు ఓవర్ల చొప్పున ఆడాలి. ఈ ఐదు ఓవర్ల మ్యాచ్ కూడా సాధ్యం కాకపోతే, సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించడానికి ప్రయత్నిస్తారు.

సూపర్ ఓవర్: షెడ్యూల్ చేసిన రోజున ఐదు ఓవర్ల మ్యాచ్ కూడా సాధ్యపడకపోతే, సూపర్‌ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించడానికి ప్రయత్నిస్తారు. సూపర్‌ఓవర్ రాత్రి 12:50 %ూవీ (×ూ%)లోపు ప్రారంభం కావాలి.

రిజర్వ్ డేకి తరలింపు: షెడ్యూల్ చేసిన రోజున కనీసం 5 ఓవర్ల మ్యాచ్ లేదా సూపర్ ఓవర్ కూడా నిర్వహించడం సాధ్యపడకపోతే, మ్యాచ్‌ను రిజర్వ్ డే (మరుసటి రోజు)కి తరలిస్తారు. రిజర్వ్ డే నాడు, మ్యాచ్ ఆగిపోయిన చోట నుంచి తిరిగి ప్రారంభమవుతుంది. ఉదాహరణకు, ఒక జట్టు 10 ఓవర్లు ఆడిన తర్వాత వర్షం పడి మ్యాచ్ ఆగిపోతే, రిజర్వ్ డే నాడు అదే స్కోరు నుంచి ఆట తిరిగి ప్రారంభమవుతుంది.

రిజర్వ్ డే కూడా రద్దయితే: రిజర్వ్ డే నాడు కూడా వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా రద్దయి, ఫలితం తేలకపోతే, లీగ్ దశలో పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానంలో ఉన్న జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబ్ కింగ్స్ లీగ్ దశలో ముంబై ఇండియన్స్ కంటే మెరుగైన స్థానంలో ఉంది. కాబట్టి, ఒకవేళ క్వాలిఫైయర్ 2 వర్షం వల్ల పూర్తిగా రద్దయితే, పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంటుంది.


### మ్యాచ్ రద్దు అయితే ఫైనల్‌లో ఎవరు ఆడతారు?

ఐపీఎల్ నిబంధనల ప్రకారం, క్వాలిఫయర్-2 మ్యాచ్ వర్షం వల్ల లేదా మరేదైనా కారణం వల్ల రద్దు అయినా, రిజర్వ్ డేలో కూడా మ్యాచ్ సాధ్యం కాకపోతే, లీగ్ దశలో మెరుగైన ర్యాంకింగ్ ఉన్న జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ సందర్భంలో, లీగ్ దశలో 19 పాయింట్లు, మెరుగైన నెట్ రన్ రేట్ (o0.376)తో మొదటి స్థానంలో నిలిచిన పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంటుంది. దీని అర్థం పంజాబ్ కింగ్స్ ఫైనల్‌లో బెంగళూరుతో ఆడుతుందన్నమాట.

# రోహిత్, కోహ్లీ బాటలోనే టీమిండియా యార్కర్ కింగ్..?

## "ఈ ప్రయాణం కొనసాగదు" అంటూ కీలక వ్యాఖ్యలు!

భారత క్రికెట్‌లో ఇటీవల టెస్ట్ ఫార్మాట్ నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల రిటైర్మెంట్ వార్తలు సంచలనం సృష్టించాయి. ఈ పరిణామాల మధ్య, టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. "ఈ ప్రయాణం ఎప్పటికీ కొనసాగదు" అంటూ బుమ్రా చేసిన ప్రకటన, అతని రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు తెరలేపింది.



### బుమ్రా ఏమన్నాడు?

ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన బుమ్రా, అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా అన్ని ఫార్మాట్లలో ఆడటం కష్టమని, భవిష్యత్తులో కొన్ని ఫార్మాట్లకు ప్రాధాన్యత ఇవ్వాల్సి వస్తుందని పరోక్షంగా సూచించాడు. "ఒక వ్యక్తి అన్ని ఫార్మాట్లలో చాలా కాలం పాటు ఆడటం కష్టం. నేను చాలా కాలంగా చేస్తున్నాను. కానీ చివరికి, శరీరం ఎలా సహకరిస్తుందో అర్థం చేసుకోవాలి, ఏ టోర్నమెంట్స్ ముఖ్యమో తెలుసుకోవాలి. కాబట్టి, శరీరాన్ని ఎలా ఉపయోగించుకోవాలో కొంచెం ఎంపిక చేసుకుని, తెలివిగా ఉండాలి. ఒక క్రికెటర్‌గా, నేను ఎప్పటికీ ఏదీ వదులుకోవాలనుకోను, ఎప్పుడూ ఆడుతూనే ఉండాలని కోరుకుంటాను" అని బుమ్రా పేర్కొన్నాడు.

# అఖిల్ పెళ్లి.. మీరు తప్పక రావాలి
# రేవంత్‌కు నాగార్జున ఆహ్వానం



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ హీరో నాగార్జున, అక్కినేని దంపతులు ఇవాళ కలిశారు. నాగార్జున చిన్న కుమారుడు అఖిల్ అక్కినేని వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ పెండ్లి పత్రికను అందజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో నాగార్జునతో పాటు ఆయన భార్య అమల కూడా పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కు చేరుకున్న మాజీ హీరోయిన్ అర్చనా సింగ్



ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కు చేరుకున్న మాజీ హీరోయిన్ అర్చనా సింగ్ దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటీమణిగా గుర్తింపు పొందిన అర్చనా సింగ్ ఇప్పుడు మరో అడుగు ముందుకేసింది. ఈమధ్యే ఆమె ప్రపంచ అత్యున్నత శిఖరం అయిన హిమాలయాల్లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కి చేరుకుని, తన జీవన ప్రయాణంలో మరో గౌరవమైన మైలురాయిని చేరుకుంది. అర్చనా సింగ్ ఈ అడ్వెంచరస్ ఎక్స్‌పెడిషన్ ద్వారా శారీరక, మానసిక స్థాయిల్లో తాను ఎంతగానో మెరుగయ్యానని చెప్పింది.సినీ ప్రపంచం నుంచి హిమాలయ శిఖరాల దాకా..అర్చనా సింగ్ తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించిన నటీమణి. తెలుగులో ఆమె నటించిన దమయంతి కౌశిక్ వర్మ చిత్రం పెద్దగా ఆడకపోయినా, ఆమెకు గుర్తింపు తెచ్చిన ప్రయత్నాలలో అది ఒకటి. కానీ ఈ బ్యూటీకి సినీ పరిశ్రమకు వచ్చేవరకు రూట్ పూర్తిగా వేరే దిశలో ఉంది. తెలుగులో ఒక్క సినిమా చేసింది. కానీ అంతగా క్లిక్ అవ్వలేదు. తాజాగా హిమాలయాల్లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లో పాల్గొంది. జీవితంలోనూ సమున్నత శిఖరాలు చేరుకోవడం తన లక్ష్యమని చెప్పుకొచ్చింది.విద్యా, ఉద్యోగాలలో ప్రావీణ్యం అర్చనా ఒక మంచి బిజినెస్ మేనేజ్‌మెంట్ లో మాస్టర్స్ పూర్తి చేసిన ఆమె ఎంబీఏ కంప్లీట్ చేసిన ఈ అమ్మడు ఆ తర్వాత విప్రో, ఐటీసీ గ్రూప్ ఆఫ్ హోటల్స్ లో పనిచేసింది. అంతేకాకుండా కింగ్ ఫిషర్, జెయ్ ఎయిర్ లైన్స్ లో ఎయిర్ హోస్టెస్ గా పనిచేసింది. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అర్చనా తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో సినిమాలు చేసింది. తెలుగులో దమయంతి- కౌశిక్ వర్మ అనే చిత్రంలో నటించింది. ఈసినిమా అంతగా క్లిక్ అవ్వలేదు. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి క్రేజ్ రాలేదు. అలాగే మిగతా భాషలలో ఆమె నటించిన చిత్రాలు సైతం హిట్ కాకపోవడంతో అర్చనకు ఆఫర్స్ రాలేదు.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రయాణం నిజమైన స్ఫూర్తి తాజాగా అర్చనా సింగ్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లో చేరిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ, ఇది తన జీవితాన్ని మార్చేసిన ప్రయాణమని పేర్కొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెరీర్ తొలినాళ్లలో తను చేసిన ఉద్యోగాలు ఆ తర్వాత దక్షిణది అన్ని భాషలలో చేస్తున్న సినిమాలు ఇచ్చిన కిక్ కంటే ఎవరెస్ట్ ఎక్కడం తనకు మరింత కిక్ ఇచ్చిందని చెప్పుకొచ్చింది. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే పట్టుదలను, ప్రోత్సాహాన్ని ఇచ్చిందని తనకు తెలియకుండానే తనలో ఉన్న బెరుకును, భయాన్ని ఈ సాహస యాత్ర పటాపంచలు చేసిందని తెలిపింది. అలాగే ఈ అనుభవాన్ని , అనుభూతిని మాటల్లో చెప్పడం కష్టమని తెలిపింది.

# నటిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు : రష్మిక మందన్న

నటిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు:రష్మిక మందన్న సినిమా రంగంలో ఎదుగుదల అనేది మౌనంగా సాగదు. ఎదుగుదల వెనుక ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు, విమర్శలు, విజయాలు, అపజయాలు దాగివుంటాయి. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్ర పరిశ్రమలలో తనదైన గుర్తింపు పొందిన నటి రష్మిక మందన్న ఈ ప్రయాణాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా కొనసాగిస్తున్నది. తాజాగా ఆమె తన జీవితం, కెరీర్ విషయాలపై ఓ ఇంటర్వ్యూలో ఓపికగా, నిజాయితీగా స్పందించారు. ఆమె తాజా చిత్రం 'సికందర్' ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడమే కాక, కొన్ని విమర్శలు ఎదురైన నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అంతకుముందు ఆమె నటించిన 'ఛావా' చిత్రం మంచి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే."ఏదీ శాశ్వతం కాదు" రష్మిక దృక్పథం ఇంటర్వ్యూలో రష్మిక మందన్న చేసిన ముఖ్యమైన వ్యాఖ్యలు, జీవితంలో ఏదీ శాశ్వతం కాదనే విషయం నాకు బాగా తెలుసు. గతంలో కూడా చాలాసార్లు ఈ అంశం గురించి మాట్లాడాను. ఒకరోజు మనకు అనుకూలంగా ఉంటే, మరుసటి రోజే పరిస్థితి మారిపోవచ్చు. ఇలాంటి సమయాల్లో నా కుటుంబం, స్నేహితుల నుంచి లభించే మద్దతు నా అదృష్టం. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కోవడంలో వారు నాకు అండగా నిలుస్తారు అని తెలిపారు.నటనలోకి అనుకోకుండా ప్రవేశం అనుకోకుండానే నటనారంగంలోకి వచ్చానని రష్మిక గుర్తుచేసుకున్నారు. "నిజం చెప్పాలంటే, నటిని అవుతానని నేనెప్పుడూ ఊహించలేదు. ఈ రంగంలోకి రావడానికి ప్రత్యేకంగా ప్రణాళికలేమీ వేసుకోలేదు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే, నేనెంత అదృష్టవంతురాలినో అర్థమవుతోంది" అని ఆమె వివరించారు.కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానని రష్మిక చెప్పారు. "కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన నేను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం అదే. వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలి. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి" అంటూ రష్మిక యువతకు స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చారు.



# నానికి ఎస్ జె సూర్య క్షమాపణలు

తెలుగు సినిమా రంగంలో వినూత్నమైన పాత్రలతో, గొప్ప నటనతో ప్రేక్షకులను మెప్పించే నటుల్లో తమిళ నటుడు ఎస్.జె. సూర్య ఒకరు. ముఖ్యంగా "సరిపోదా శనివారం" చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయక పాత్ర ప్రేక్షకులను, విమర్శకులను ఆశ్చర్యపరిచేలా చేసింది. ఆ పాత్రకు గానూ ఆయనకు తెలంగాణ ప్రభుత్వ 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు'లో ఉత్తమ సహాయ నటుడు పురస్కారం లభించింది.ఎస్.జె. సూర్యకు అవార్డు ప్రకటించిన వార్తపై నాని స్పందిస్తూ, "కంగ్రాట్స్ సర్. మీరు 'సరిపోదా శనివారం' చిత్రానికి కేవలం విలన్ లేదా సహాయ నటుడు మాత్రమే కాదు. మీరే అన్నీ. ఈ అవార్డుకు మీరు అన్ని విధాలా అర్హులు" అని ప్రశంసించారు. అయితే, షూటింగ్‌లో బిజీగా ఉన్న ఎస్.జె. సూర్య ఆ సమయంలో కేవలం "చాలా ధన్యవాదాలు నేచురల్ స్టార్ నాని గారు" అని మాత్రమే బదులిచ్చారు.సూర్య హృదయపూర్వక క్షమాపణలు:శనివారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్న మాటలు ఇలా ఉన్నాయి. ఎస్.జె. సూర్య, శనివారం ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘమైన, హృదయపూర్వకమైన నోట్ రాశారు. అందులో "ప్రియమైన నేచురల్ స్టార్ నాని గారికి క్షమించండి. షూటింగ్ మధ్యలో ట్వీట్ చేయడం వల్ల అది సరైన స్పందన కాలేకపోయింది. కేవలం 'థాంక్యూ సర్' అని చెప్పడం సరిపోదని నాకు తెలుసు. మీరు, దర్శకుడు వివేక్ గారు అందించిన మద్దతు లేకపోతే, షూటింగ్ నుంచి ఈ ట్వీట్ వరకు ఏదీ సాధ్యమయ్యేది కాదు. మీరు తెరపైనే కాదు, నిజ జీవితంలో కూడా హీరోనే. మీ దయగల మాటలకు చాలా చాలా ధన్యవాదాలు సర్" అని పేర్కొన్నారు.సినిమాకు వచ్చిన ఆదరణ:2024 ఆగస్టు 29న విడుదలైన "సరిపోదా శనివారం" సినిమా, ఒక డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ప్రియాంక మోహన్, సాయి కుమార్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో దయా అనే అవినీతిపరుడైన పోలీస్ అధికారి పాత్రలో ఎస్.జె. సూర్య నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది.



## పర్సంటేజీ సమస్యను పరిష్కరించాలి.. పవన్ కు నారాయణమూర్తి వినతి



హైదరాబాద్ : థియేటర్లలో పర్సంటేజీ సమస్యను పరిష్కరించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తిని కోరారు. గద్దర్ అవార్డులపై శనివారం ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు స్థాయిలో పర్సంటేజీలు కోరిన వారిలో ఒకప్పుడు తాము కూడా ఉన్నామన్నారు. ఎంతోమందిని రిక్వెస్ట్ చేసినా, ధర్నాచేసినా కూడా ఫలితం లేకపోయిందన్నారు. ఆఖరికి రామానాయుడు తనకు మాటిచ్చారని, ఆ తర్వాత ఆయన కీర్తిశేషులయ్యారన్నారు. అల్లు అరవింద్, దిల్ రాజు వంటివారిని కూడా పర్సంటేజీపై రిక్వెస్ట్ చేసినా స్పందించలేదన్నారు. దాసరి నారాయణ కూడా చాలా ట్రై చేశారని, పర్సంటేజీలను అమలు చేయడం అనేది పాతికేళ్లుగా ఉన్న సమస్య అన్నారు.నేడు ఈ సమస్య ఒక కొలిక్కి వస్తున్న దశలో హరిహర వీరమల్లుకు లింక్ పెట్టడం కరెక్ట్ కాదన్నారు. ఇండస్ట్రీ వాళ్లు ప్రభుత్వం ఏర్పడగానే వచ్చి మర్యాదపూర్వకంగా కలవాలని పవన్ అన్నారని, పూర్వకాలంలో రాజుగా ఎన్నికైన వారు ముందుగా ప్రజలను కలిశాకే, రాజు వద్దకు ప్రజలు వెళ్లేవారని, పవన్ కూడా ఇండస్ట్రీ వారిని అలానే కలిసి ఏ సమస్యలున్నాయో అడిగి పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. పర్సంటేజి సిస్టమ్ ను పక్కన పెట్టకుండా దానిపై ఓ నిర్ణయాన్ని తీసుకునేందుకు సహకరించాలని పవన్ కళ్యాణ్ ను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చిన్న నిర్మాతలు, సింగిల్ థియేటర్లు బతకాలంటే పర్సంటేజి సిస్టమ్ ఉండాలని, దానిపై ఆలోచించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రిక్వెస్ట్ చేశారు.పలువురు సినీ ప్రముఖులకు గద్దర్ అవార్డులు ఇచ్చి.. సినీ పరిశ్రమను గౌరవించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆర్.నారాయణమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఏపీలోనూ ఈ తరహా అవార్డులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే హరిహర వీరమల్లు సినిమాపై కుట్ర చేశారన్న వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. థియేటర్లు బంద్ చేస్తారన్న వార్తలపై పవన్ ఆఫీస్ ప్రకటన, మంత్రి కందుల దుర్గేష్ మాటలు సరికాదన్నారు. థియేటర్లు బంద్ చేస్తే కనీసం మూడు వారాల ముందే చెప్తారని, థియేటర్లు మూసివేస్తున్నట్లు ఎవరూ అధికారికంగా ప్రకటించలేదనని స్పష్టం చేశారు

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339